క్లుప్తంగా

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

● ఏడీఏ బీనా



రికార్డులను పరిశీలిస్తున్న ఏడీఏ బీనా

నర్మెట: ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని ఏడీఏ బీనా అన్నారు. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఆమె రికార్డులు, నిల్వలను పరిశీలించారు. షాపుల్లో నిల్వల బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయాలు చేయాలని, షాపు యజమానులు అధిక ధరలు ఆశిస్తే రైతులు ఏఓకు, ఏఈఓలకు ఫిర్యాదు చేయవచ్చని ఆమె అన్నారు.

వేసవి జాగ్రత్తలు తీసుకోవాలి



బచ్చన్నపేట: వేసవి కాలం సమీపిస్తున్నందున వైద్య సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి సృజన అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించిన ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. వేసవిలో ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని, ఈజీఎస్ పనులకు వెళ్లే కూలీలకు పని ప్రదేశాల వద్దకు వెళ్లి అందించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ రమ్య, మమత, ఝాన్సీ, సూపర్‌వైజర్లు అన్నాంబిక, అరుణ, జంగమ్మ, అనురాధ, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయ్‌కుమార్‌కు డాక్టరేట్



రఘునాథపల్లి: కుర్చపల్లి గ్రామానికి చెందిన తోకల వెంకటయ్య–సరోజనల కుమారుడు విజయ్‌కుమార్ మంగళవారం ఉస్మానియా విశ్వవిద్యాయం నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టా అందుకున్నాడు. పబ్లిక్, ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో డిజిటల్ బ్యాంకింగ్ వినియోగంపై రిస్క్, రివార్డులు–కస్టమర్ల ప్రభావం అంశంపై కామర్స్ విభాగం డాక్టరేట్ పొందారు.

నిబంధనలు విస్మరిస్తే చర్యలు తప్పవు



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ

దేవరుప్పుల/పాలకుర్తి టౌన్: బుధవారం నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద నిబంధనలు విస్మరిస్తే చట్టపరంగా చర్యలు అనివార్యమని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమలులో ఉంటుందన్నారు. కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ అరుణాకర్, ఎస్సై ఊర సృజన్‌కుమార్, పరీక్ష సిబ్బంది ఉన్నారు.

స్వయంపాలన దినోత్సవం



ధాగల్లులో ఉపాధ్యాయులతో విద్యార్థులు

స్టేషన్‌ఘన్‌పూర్/రఘునాథపల్లి/బచ్చన్నపేట: ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో, ధాగల్లు జెడ్పీఎస్‌ఎస్‌లో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తోటి విద్యార్థులకు వివిధ సబ్జెక్టుల్లో విద్యాబోధన చేసి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎంలు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కొమురయ్య, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం అంజిరెడ్డి, ఏపీసీ చైర్మన్ సుమలత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే రఘునాథపల్లి మండలం లోని ఖిలాషాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, బచ్చన్నపేట మండలంలోని ఇటుకాలపల్లి జెడ్పీ ఎస్‌ఎస్‌లో విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో హెచ్‌ఎం ఇర్రి వెంకట్‌రెడ్డి, బూరుగు లావణ్య, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసులు, అశోక్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా..

● మందుబాబులకు కేరాఫ్‌గా మారుతున్న విద్యాసంస్థలు
● కఠిన చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు





జూనియర్ కళాశాల తరగతి గదుల ముందే తాగి పడేసిన మద్యం సీసాలు, గ్లాసులు, సీసా పెంకులు

నర్మెట: మండలంలోని విద్యాసంస్థలు మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయి. చీకటి పడిందంటే చాలు పాఠశాలల వరండాలు, పైకప్పులు, ఆట స్థలాలు ఒక్కటేమిటి చోటు దొరికిందంటే చాలు అన్నట్లుగా సెల్‌ఫోన్ లైట్ల వెలుతురులు, సీసాల గలగలల మధ్య మందుబాబులు ఆడిందే ఆట, పాడిందే పాటగా ఉంది. విద్యలేనివాడు వింత పశువు అన్నారు పెద్దలు. విద్యతో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని.. లక్ష్యసాధనలో ముందడుగు వేయాలని పదేపదే ఉపాధ్యాయులు బోధిస్తున్నా పెడచెవిన పెడుతున్న యువత.. వివేకాన్ని మరచి.. సంస్కారాన్ని తుంగలో తొక్కి విద్యనేర్పిన ఆలయాలనే తమ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చుకుంటున్నారు. దీంతో అటు ఉపాధ్యాయులు ఇటు తోటి విద్యార్థులు, పగిలిన మందు సీసాల పెంకులతో గాయాల పాలవుతున్న మార్నింగ్ వాకర్స్ అసహనాన్ని వెలుబుచ్చుతున్నారు. దీనికి తోడు మండలంలో గంజాయి, ఇంజక్షన్ల రూపంలో మత్తు పదార్థాల వాడకం పెరిగిపోతున్న ఆనవాళ్లు వైకుంఠధామాల్లో, క్రీడా మైదానాల్లో దర్శన మిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. యువత మత్తుపదార్థాలకు బానిసలుగా మారుతున్నారని, అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఏం చేయాలో తెలియడంలేదు..



ఖాళీ మందుసీసాలు, తాగి పడేసిన గ్లాసులు, చెత్తా చెదారంతో కళాశాల ప్రాంగణమంతా నిండిపోతోంది. ఎవరికి ఫిర్యాదు చేయాలో.. ఏమి చేయాలో తోచడం లేదు. మందు బాబులు విద్యాలయాలను కలుషితం చేయడం సరైన పద్ధతి కాదు.. ఆలోచించుకోవాలి.

– గాదె మల్లేశ్, ప్రిన్సిపాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల

ఉద్యోగుల సేవలు అభినందనీయం



బచ్చన్నపేట: సన్మానం పొందిన ఉద్యోగులతో ఎస్ఈ టి.వేణుమాధవ్

● ట్రాన్స్‌కో ఎస్ఈ టి.వేణుమాధవ్

బచ్చన్నపేట: విధినిర్వహణలో ఉద్యోగులు అందించే సేవలు అభినందనీయమైనవని ట్రాన్స్‌కో ఎస్ఈ టి.వేణుమాధవ్ అన్నారు. మండల కేంద్రంలోని లిమ్రా గార్డెన్‌లో బచ్చన్నపేట క్లస్టర్ లైన్‌మన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విధి నిర్వహణలో ఉద్యోగులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముందుగా సిబ్బందికి శాలువాలు కప్పి సన్మానించారు. డీఈ లక్ష్మీనారాయణరెడ్డి, విజయ్‌కుమార్, ఏడీఈ వేణుగోపాల్, ఏఈలు రాజ్‌కుమార్, రాజవర్ధన్‌రెడ్డి, సబ్ ఇంజనీర్లు, జేఎల్‌ఎంలు, ఏఎల్‌ఎంలు, ఎల్‌ఎంలు, ఏల్‌ఐలు, ఎస్‌ఎల్‌ఐలు, ఫోర్‌మెన్లు పాల్గొన్నారు.

జనగామ రూరల్: క్షేత్రస్థాయిలో ఉద్యోగులు అంకితభావంతో సేవలు అందించడం అభినందనీయమని విద్యుత్ శాఖ డీఈ లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. లైన్‌మన్ దివస్ సందర్భంగా పట్టణంలోని సెక్షన్–1లోని ఉద్యోగులు, కార్మికులను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం నాణ్యమైన విద్యుత్ అందించేందుకు విద్యుత్ సిబ్బంది కృషి చేస్తున్నారని తెలిపారు. సబ్ ఇంజనీర్ మనోహర్,వేణు గోపాల్, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌సంస్థకు లైన్‌మన్ వ్యవస్థ ప్రధానం

స్టేషన్‌ఘన్‌పూర్: విద్యుత్ సంస్థకు లైన్‌మన్ వ్యవస్థ ప్రధానమని టీజీ ఎన్పీడీసీఎల్ స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్ ఏఈ పి.శంకర్ అన్నారు. లైన్‌మన్ దినోత్సవం సందర్భంగా స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. అనంతరం లైన్‌మెన్లకు, విద్యుత్ సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. సబ్ ఇంజనీర్ హరిత, ఫోర్‌మన్ రాజేందర్, ఎస్‌ఎల్‌ఎం రామాచారి, ఓ.యాదగిరి, ఎల్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి



ఆట వస్తువులు అందజేస్తున్న క్లబ్ బాధ్యులు

రఘునాథపల్లి: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని లయన్స్ క్లబ్ రఘునాథపల్లి బాధ్యులు కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు క్లబ్ ఆధ్వర్యంలో రూ. 7వేల విలువైన ఆట వస్తువులను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు అనీల్‌కుమార్, సెక్రటరీ ప్రదీప్‌కుమార్, ట్రెజరర్ రాజు, రమణారెడ్డి, సుభాష్, ఉపేందర్ పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

కొడకండ్ల: మండలకేంద్రంలోని తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాలలోని పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు కొడకండ్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, దామెర రవిందర్, గాజుల రాములు, కోశాధికారి నేతి కొండయ్య, ప్రభాకర్, కొమురెల్లి, యాకయ్య, ఆగయ్య, సోమయ్య, ప్రసన్నకుమార్, ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీకి ఆహ్వాన పత్రిక అందజేత



బచ్చన్నపేట: తమ్మడపల్లి గ్రామంలో నిర్వహించనున్న బీరప్పకామరాతి, మల్లికార్జున స్వామి, రేణుకా ఎల్లమ్మ కల్యాణ మహోత్సవానికి హాజరు కావాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను బీజేపీ రాష్ట్ర నాయకుడు బేజాడి బీరప్ప మంగళవారం హైదరాబాద్‌లో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కిట్ల పంపిణీ



చిల్పూరు: చిన్నపెండ్యాల గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో మంగళవారం పైలేరియా బాధితులకు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ఎంఎండీపీ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల మెడికల్ ఆఫీసర్ కుశాలి ఆధ్వర్యంలో పైలేరియాపై బాధితులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ సుమలత, సీహెచ్‌ఓ వెంకటస్వామి, ఎస్‌యూఓ శేషయ్య, హెచ్ఈఓ బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



దేవరుప్పుల: ఆర్థికసాయం అందజేస్తున్న బాల్యస్నేహితులు



కొడకండ్లలో.. బీఆర్‌ఎస్ నాయకులు



చిల్పూరు: మల్కాపూర్‌లో.. సొసైటీ సభ్యులు

దేవరుప్పుల: కామారెడ్డిగూడేనికి చెందిన ఎండీ యాకూబ్‌పాషా మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబానికి యాకూబ్‌పాషాతో 1990–91లో కలిసి చదువుకున్న బాల్యస్నేహితులు రూ.30,500 సాయం మంగళవారం అందజేసి బాసటగా నిలిచారు. అనంతరం ఇటీవల అనారోగ్యానికి గురైన మొలుగూరి రమేశ్‌ను పరామర్శించారు. గులాం రసూల్, ఈదునూరి రామచంద్రారెడ్డి, బండ శ్రీనివాస్‌రెడ్డి, సోమిరెడ్డి, తీగల యాదగిరి, సోంమల్లయ్య, మల్లాజీ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల: బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు జంపాల మురళి అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబానికి గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు పార్టీ తరఫున రూ.26,500 సాయం మంగళవారం అందజేశారు. బీఆర్‌ఎస్ నాయకులు కాటూరి కృష్ణమూర్తి, పుస్కూరి సంపత్‌రావు, మొలుగూరి కొమురయ్య, పండుగ ఈదయ్య తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం

చిల్పూరు: మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన కుసుమ రాజమౌళి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సంఘమిత్ర సొసైటీ సభ్యులు మంగళవారం మృతుడి భార్య రమకు రూ.10 వేలు సాయం అందజేశారు. మాదిరెడ్డి మోహన్‌రెడ్డి, బత్తిని ఎల్లయ్య, కొమురారెడ్డి, బోగి రాజయ్య, సుభాష్, యశ్వంత్, చంద్రమౌళి, నిరంజన్‌రెడ్డి, వెంకట్రాజంలు ఉన్నారు.

విద్యార్థులకు ప్రయోజనం కలిగేలా ఉండాలి



ఓరియంటేషన్‌లో డీఆర్‌పీలు

లింగాలఘణపురం: గుజరాత్ ఐఐటీ ఆధ్వర్యంలో అందజేసిన క్యూరియాసిటీ కిట్లు విద్యార్థులకు ప్రయోజనం కలిగే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని జీసీడీఓ గౌసియా అన్నారు. మంగళవారం మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో జిల్లాలోని 12 కస్తూర్బా గాంధీ పాఠశాలల మ్యాథ్స్, సైన్స్ ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీసీడీఓ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత ఏడాది గుజరాత్ ఐఐటీ వారు జూమ్ క్లాస్‌లతో వారానికి రెండుసార్లు మ్యాథ్స్, సైన్స్‌పై అవగాహన కల్పించారని, నేడు క్యూరియాసిటీ కిట్లను అందజేసిన వారి సేవలను అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ విష్ణుమూర్తితో పాటు డీఆర్‌పీలు వేణు, రవీందర్, ఉమాదేవి పాల్గొన్నారు.

పద్మశాలి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పద్మశాలీలు

● ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జఫర్‌గఢ్: పద్మశాలి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన పద్మశాలి కులస్తులు హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పద్మశాలి కమ్యూనిటీహాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరిని వారు కోరారు. దీనికి ఎమ్మెల్యే స్పందించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మొదటి విడత రూ.15 లక్షలు, రెండో విడత రూ.10 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా, మండల నాయకులు బైరి లక్ష్మీనారాయణ, కొంగ యాదగిరి, బైరి వెంకటేశ్వర్లు, కన్న సోమశేఖర్, మామిడాల మధు, బైరి రవి, ఈరభత్తిని విజయ్, పుట్ట సతీష్, శివ, అశోక్, సతీష్, అంజనేయులు, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, అనిల్, లక్ష్మణ్, దామోదర్ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

చిల్పూరు: పల్లగుట్ట గ్రామానికి చెందిన పిట్టల బుచ్చమ్మ అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరింది. పేద కుటుంబం కావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా ఇటీవల గ్రామ నాయకులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ. 5 లక్షల ఎల్‌ఓసీని మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. పేరాల సుధాకర్, జీడి ఆనందం, పిట్టల ఎల్లయ్య, గుర్రం యాదగిరి, పిట్టల రమేష్, చుక్క చేరాలు తదితరులు ఉన్నారు.

200 రోజులు పనికల్పించాలి

● వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్



ఉపాధి హామీ పనుల వద్ద కూలీలతో మాట్లాడుతున్న రమేశ్

దేవరుప్పుల: యాంత్రీకరణ పద్ధతులు పెరగడంతో ఉపాధి కరువైన కూలీలకు 200 రోజుల పనిని కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ధర్మాపురం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి వారితో మాట్లాడారు. మండల ప్రధాన కార్యదర్శి రెడ్డిరాజుల నారాయణ, జె శ్రీను, నరసింహ, దాసురు, బిచ్చు, బద్రు, నవీన్, రాజన్న, కిషన్, జయరాం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి నిర్లక్ష్యమే రైతులకు శాపం

కాంగ్రెస్ నియోజవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి



ఈరవెన్ను, దేవాదుల కాల్వ నీటిని పరిశీలిస్తున్న ఝాన్సీరెడ్డి

పాలకుర్తి టౌన్: నియోజక వర్గానికి రెండు సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి మంత్రిగా పని చేసిన ఎర్రబెల్లి దయాకర్‌రావు నిర్లక్ష్యంతోనే నేడు పాలకుర్తి రైతులు సాగునీటి కోసం తిప్పలు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్ ద్వారా నియోజకవర్గానికి వచ్చే 4ఎల్ కెనాల్‌ను బోయగూడెం వద్ద, ఈరవెన్ను, కోతులబాధ మీదుగా వెళ్తున్న సాగునీటిని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎండాకాలం రావడంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎండిన పంటలను సందర్శిస్తున్నట్లు ఫోజులు కొడుతున్నారని, ఆయన పర్యటన సినిమా షూటింగ్‌లను తలపిస్తోందని విమర్శించారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డితో కలిసి మంత్రులు, అధికాకారులతో ఎప్పటికికపుడు మాట్లాడి రైతులకు నీరందించేందుకు శ్రమిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయులు గడ్డం యాకసోమయ్య, మొలుగూరి యాకయ్య, వెంకగల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జయప్రదం చేయండి



జనగామ రూరల్: ఎస్‌ఎఫ్‌ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని మాజీ జిల్లా కార్యదర్శి సారంపల్లి వాసుదేవరెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలో పిట్టల కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పూర్వవిద్యార్థుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1970 నుంచి 2025 వరకు విద్యార్థి ఉద్యమంలో పని చేసిన నాయకులు, కార్యకర్తల సమ్మేళన కార్యక్రమం ఈనెల 23 వ తేదీన షాహిద్ భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం సమ్మేళన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎస్‌ఎఫ్‌ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ కార్యదర్శులు గానుగుపాటి గంగాధర్, దొగ్గేల తిరుపతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాగు నీరు అందించి పంటలను కాపాడాలి

రఘునాథపల్లి: దేవాదుల రిజర్వాయర్ నుంచి కాల్వల ద్వారా ప్రతీ ఎకరాకు సాగునీరు అందించి పంటలు ఎండిపోకుండా కాపాడాలని సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ కోరారు. ఈ మేరకు మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ మోహ్సిన్‌ముజ్తబకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పంటలకు సాగునీరు అందక చాలా గ్రామాల్లో ఎండి పోతున్నాయని, అలా ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారంగా రైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లవకుమార్, నరేందర్, భీమయ్య, సోమయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

పాలకుర్తి: గూడూరు గ్రామానికి చెందిన జ్యోతి హరీశ్ ఇటీవల జెన్‌కోలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఉద్యోగం సాధించాడు. కాగా, మంగళవారం జ్యోతి హరీశ్ తల్లిదండ్రులను చుక్క రామయ్య ఫౌండేషన్ అధ్యక్షుడు మాచర్ల పుల్లయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు సన్మానించారు. దేవేందర్, విజయ్‌కుమార్, అయిలోని, ఐలమయ్య, చంద్రమౌళి పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం

బచ్చన్నపేట: గంజాయి తాగుతున్న వారిని మండల కేంద్రంలో పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై ఎస్‌కే హమీద్ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఆలేరు రోడ్డులో మండల కేంద్రానికి చెందిన కొల్లూరు దుర్గాప్రసాద్, కొల్లూరు సంజీవకుమార్, హైదరాబాద్‌కు చెందిన ముద్దంగుల ఆంజనేయులు గంజాయి తాగుతూ కనిపించారు. వారిని పట్టుకుని వారి వద్ద ఉన్న రూ.6వేల విలువైన 123

సంక్షిప్త సమాచారం

గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. గంజాయి తాగుతున్న వారిని పట్టుకున్న నర్మెట సీఐ అబ్బయ్య, ఎస్సై హమీద్, కానిస్టేబుళ్లు రాకేష్, తిరుపతి, తిరుపతిరెడ్డి, వినయ్‌లను అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పండరి చేతన్ నితిన్ అభినందించారు. ఎంఆర్ఐ శ్రీనివాస్‌రావు సమక్షంలో గంజాయి పంచనామ చేశారు.

వార్షికోత్సవానికి తేదీలు ఖరారు

తరిగొప్పుల: మండలకేంద్రంలో దుర్గామాత అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ వేడుకల తేదీలు ఖరారు చేసినట్లు అర్చకులు చెప్యాల సతీష్‌శర్మ తెలిపారు. గ్రామపెద్దల సమక్షంలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి వార్షికోత్సవ తేదీల పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 11వ తేదీన పోషమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, కులదేవతలకు బోనాలు సమర్పించనున్నట్లు చెప్పారు. ఏప్రిల్ 12న బొడ్రాయికి జలాభిషేకం, దుర్గామాతకు బోనాలు, 13వ తేదీన దుర్గామాత వనభోజనాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జగన్మోహన్‌రెడ్డి, దామెర ప్రభుదాస్, అర్జుల మధుసూదన్‌రెడ్డి,చిలువేరు లింగం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల వార్షికోత్సవం

జఫర్‌గఢ్: కూనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఎంశ్రీ నిధులతో పాఠశాల వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్‌ఎం ఎండీ పర్వేజ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

స్టేషన్‌ఘన్‌పూర్: స్టేషన్‌ఘన్‌పూర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన నాలుగు వాహనాలకు బుధవారం వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ భాస్కర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు వేలంపాట ఉంటుందని, ఆసక్తి ఉన్న వారు స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

అక్రమంగా చెట్ల నరికివేత

స్టేషన్‌ఘన్‌పూర్: తాటికొండ గ్రామంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా చెట్ల నరికివేతలు చేపడుతున్నారు. యథేచ్ఛగా పట్టపగలే ఇష్టారాజ్యంగా చెట్లను నరికివేస్తుంటే సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. కాగా, విషయం తెలుసుకున్న గ్రామస్తులు దేవాలయ చైర్మన్ పండుగ భద్రయ్యకు సమాచారం అందించగా అక్కడికి చేరుకుని చెట్లను తొలగిస్తున్న వారిని అడ్డుకున్నారు. దేవస్థాన భూమిలో ఎలా చెట్లను నరుకుతున్నారని వారిని నిలదీశారు. ఇష్టారాజ్యంగా చెట్లను తొలగిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, దేవస్థాన చైర్మన్ కోరుతున్నారు.

కిసాన్ టూర్‌తో విద్యార్థులకు ప్రేరణ



జనగామ రూరల్: కిసాన్ టూర్‌తో విద్యార్థులకు ప్రేరణ కలుగుతుందని వడ్లకొండ పాఠశాల హెచ్‌ఎం స్వర్ణం ప్రకాశం అన్నారు. మంగళవారం భువనగిరి ఫార్మర్ థీమ్ పార్క్‌ను వన్డే టూర్‌లో భాగంగా విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయరంగ ప్రాముఖ్యతను విద్యార్థులు తెలుసుకున్నారు. అనంతరం హెచ్‌ఎం మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతతో వ్యవసాయాన్ని ఒక ఉపాధి అవకాశంగా మార్చుకోవచ్చని తెలియజేశారు. కాగా, వివేరా హోటల్ అధినేత సద్ది వెంకటరెడ్డి విద్యార్థులకు భోజన వసతి కల్పించారు.

వైభవంగా అష్టదళ పాదపద్మారాధన పూజ

చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం అష్టదళ పాద పద్మారాధన పూజ భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న, చైర్మన్ శ్రీధర్ రావుల ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో 108 బంగారు పుష్పాలు, వెండి పాదపద్మంతో అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కుర్రెంల మోహన్, వీరన్న, మల్లికార్జున్, లక్ష్మి, వసంత, గాదె శేఖర్, స్వరూప, మహేష్, హరిశంకర్, రాజేష్, విశాల్, అజయ్, రాములు పాల్గొన్నారు.

విద్యార్థులకు..కలెక్టర్ విజయోస్తు లేఖలు

కొడకండ్ల: పదో తరగతి వార్షిక పరీక్షలు రాయనున్న విద్యార్థులను ఆశీర్వదిస్తూ కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా రాసిన పంచసూత్రాలతో కూడిన విజయోస్తు లేఖలను మంగళవారం కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు అందజేశారు. ఎస్‌ఓ మమత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నిక

దేవరుప్పుల: మెడికల్‌షాపుల అసోసియేషన్ మండల నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా మునగాల ఉమా ప్రకాశ్, అధ్యక్షుడిగా ఏల సోమ సుందర్, ప్రధాన కార్యదర్శిగా చింతకింద మహేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కౌరగాని చరణ్,కోశాధికారిగా అనంతుల సురేష్ తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గుండు సుధాకర్, కొంగ సతీష్, మామిడాల మణి ప్రసాద్, మహేశ్వరం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.